# అది 'వర్టికల్' చావా? లే 'హారిజాంటల్' చావా?

నాకు ఉదయం ఆరు ఆరున్నర కాకుండా కాఫీ త్రాగడంఅలవాటు. ఈ అలవాటు ఒక ముప్పైయేళ్లనుంచి పరిపాటిగా వున్న కారణంచేత, ఎక్కడికి వెళ్లినా, ముందు ఆ ప్రయత్నంమీదనే ఇంట్లోవాళ్లంతా నా విషయమై ఉండేటట్లు చూస్తాను. అందుచేతను ఆ ఉదయంకూడా, నేను వెళ్లింది పొరుగూరు అయినా, బస చేసింది కావలసినవాళ్ల యిల్లు కవడం చేత, ఏ లోపం లేకుండా, నాకు రాకుండా, నా బంధువర్గం ప్రవర్తించారు.

వారి చావడిలో ఒక టేబిల్ వుంది. ఉదయం ఆరున్నరకే టేబిల్ మీద కాఫీ పెట్టారు. టేబిల్ ముందు ఒక కుర్చీ వేశారు. కుర్చీ మీద నేను కూర్చున్నాను. "నేనొక్కణ్ణేనా? ఇక్కడ కూర్చునేది? ఇది పుచ్చుకునేది?" అని అంటే "నీ వొక్కడవే! మేమంతా కొందరం పుచ్చుకొనే పుచ్చుకోం, కొందఱం బాగా ఎండెక్కి స్నానం చేశాకో జపం చేశాకో తీసుకుంటాం" అని వారంతా అన్నారు. ఇంటి యజమాని ఆరోగ్యంకోసం త్రాగుతున్నాను అని ఆలా ఎత్తి ఇంచుకంత కాఫీ చవి చూచాను.

చవిచూచానో లేదో, చటక్కున వీధి తలుపు తోసిన చప్పుడైంది. తెరువబడింది. వీధి అంతా వెల్లడిఅయింది. అంతగా మార్గం మీదవుంది నే బసచేసిన ఆ యిల్లు.

ఆ యింటికి ఎదరతట్టు మరి ఇళ్లులేవు. అదంతా పెద్ద పొడుగుపాటి గట్టు. గట్టావల పోటుపాటు కలిగివున్న పేద్ద మురుగు కాలువ. కాలవమీదను ఒక వంతెన సన్నపాటిది, ఒకటి రెండేండ్లయి నిర్మింపబడ్డాది, ఇంకా కొత్తందనం పోనిది ఒకటి కానవస్తూ వున్నది వుంది.

ఆ వంతెనను అంతక్రితం సాయంత్రమే షికారుగా వెళ్లిచూచాను. చాలా రమ్యమైన దృశ్యాన్ని ప్రదర్శించింది. ప్రశాంతమైన గాలిని వీచింది. అనుకోకుండానే ఒకడిలా నడుస్తూవస్తే, ఒకడిలా నడుస్తూవెళ్తే వాడు ఆ వంతెన మార్గంగా అవిరళంగా! కాని ఎన్నిసార్లు దాని వెడల్పు నిడివి ఎత్తు కనిపెట్టి చూచినా జీవించివున్న మనిషి నడవడాని కనువైన వంతెనగానే తట్టింది కాని అది అంతకుమించి వేరేవిధిగా తట్ట లేదు. దానిపేరే ఇంగ్లీషులో "ఫుట్ బ్రిడ్జి" అంటారు లాగుంది.

వీధితలుపు తోసి నతను ఊరుకోక తిరుగ దాన్ని మూయబోయాడు. "మూయకు ఉదయభానుని కాంతిలో కాఫీ ద్విగుణీకృతంగా నా కుత్సాహమిస్తూ వున్నది." అన్నాను. అంటే ఆవలి వ్యక్తి "ఏమి చూస్తావులే!" అన్నాడు. అంటూ మరింత దగ్గఱగా వేశాడు తలుపు. అతడి మాట నా కర్థంకాలేదు. అతణ్ణి లోపలకు వెళ్ళనిచ్చి, నేనే నా కాఫీ పాత్రను వెలితిచేసి, అట్టే వీధితలుపు తెఱచి చూచాను. ఓం ప్రప్రథమంగా వంతెనకేసే చూచాను.

## కవికొండల వేంకటరావు

అక్కడ చాలామంది జనంమూగివున్నారు. తత్క్షణం లోపలకువెళ్ళి, ఇందాకటి వ్యక్తిని పునఃపిలిచి "ఏమిటి! అంతమందిజనం ఆలా మూగివున్నారు" అన్నాను. అంటే "తెలియదా నీకు? ఒకమనిషి హత్యగావింపబడ్డాడని కొందరు ఆత్మహత్య గావించుకొన్నాడని కొందఱు ఇలా తర్కించుకుంటూ మూగేరు వారంతా!" అని అన్నాడు. నిన్న సాయంత్రం నిక్షేపంలాగు వుండే ఆ వంతెన ఆస్థలం అదంతా!" అని అన్నాను. "ఎంతసేపు కావాలి ఒకస్థలం యొక్క చరిత్ర మారడానికి" అని అంటూ ఆవ్యక్తి తిరుగ పరుగెత్తాడు ఆ మూగినజనం ఏమేమి చెప్పుకుంటున్నారో వినడానికి.

నేను వానిలా పరుగెత్తకుండా, గుమ్మంలోనే నిలబడి ఆ దృశ్యాన్ని చూస్తూ ఆలోచించాను.

దృశ్యం! బహూ కనికరం గొలిపే దృశ్యం! ఒక ఊరు పేరు లేని మానవుడు తన మెడకు ఒక త్రాడును తగిలించుకుని అలా శవమై వంతెనయొక్క పక్క గజాల నుండి వేలాడి కనిపించసాగాడు. అయితే ఆ త్రాడు మరాయివాళ్లు తగిలించగా అలా వ్రేలాడిపడిపోయిందా శవం? లేకపోతే ఆత్మహత్యగా పరిణమించినమీదట శవమై వ్రేలాడిపోతూందా? అన్నది వాడు నా చూపుకు ఆనలేదు. ఈ కథను చదివేవాళ్లకున్నూ ఆనవలసిన అవసరం లేదు.

మన మనస్సుల్ని వేధించవలసిందల్లా - ఆ ప్రొద్దు అతనిచావు "వర్టికల్ చావా? హారిజాంటల్ చావా?" అని.

"హారిజాన్టల్" చావు అని వ్రాశానా యీకథ చదివే అందఱిపాదాలు కలిసి వాణ్ణి వంతెనమీద గత రాత్రి త్రొక్కి చంపివేశారనే వ్రాయాలి. వర్టికల్ చావుఅన్నానా ఆపాపం ఎవరినీ చుట్టుకోగు"

అయినప్పటికీ నా డెందంలో సముద్భవించిన ఆనాటిసందేహము ఇప్పటికి తీఱలేదు ఎప్పటికీ తీఱదనే అని అనుకోవలసి వుంటుందేమో కూడాను. ప్రతీవానిచావు "హారిజాంటల్" అనే అనాలేమో!

అయితే అన్నిచోట్ల అంత సన్నపాటి వంతెనలు అటువంటి వింతప్రదర్శనములు వాటినుండి వ్రేలాడుతూవున్నవి వుండగలవా?

రాత్రి చీకటి. పగలు వెలుగు. చావు "హారిజాంటల్" అయితేం "వర్టికల్" అయితేం. తెలియవచ్చింది వెలుతురులో శవం! చీకటిలో ఆత్మ.

---

అతనికి నలుగుర్లో మంచి గౌరవం ప్రతిష్ఠా వున్నాయి అతనిమాటకు తిరుగులేదు. అందుకని అతని ఆంతరంగిక స్నేహితుడు అడిగాడు.

"ఏవోయ్—ఇవతల అందరికీ తలలోనాలికలా వుంటావు గదా-యింటి దగ్గిరకూడ..."

"ఆ! అంతే—" అన్నాడు అతనుధీమాగా. ఆశ్చర్యపోయి ఆ స్నేహితుడు అడిగాడు.

"అందుకునువ్వు వుపయోగించిన యుక్తేమన్నా—"

"లేకేమి— మా ట్లాడేనంతా మాఆవిడకే చెప్పగింప చేశాను."

జి. కేశవరావు.